
# Superbook®

## యాంకర్ నెట్వర్క్
## క్రిస్మస్ ఆరంభ వేడుక



# యాంకర్ నెట్వర్క్ క్రిస్మస్ ఆరంభ వేడుకకు స్వాగతం

క్రిస్మస్‌ను జరుపుకొనుట వెనుక ఉన్న నిజమైన కారణమును పంచుకొనుటకు, పిల్లలతో కొనసాగు అనుబంధములను అభివృద్ధి చేసుకొనుటకు, మరియు భవిష్యత్తు సువార్త పరిచర్య అవకాశములను నిర్మించుటకు ఈ వేడుక ఒక మంచి అవకాశము.

# ఈ వేడుక పాఠమును ఎలా ఉపయోగించాలి

ఈ పాఠం సుమారుగా 105 నిమిషాల పాటు కొనసాగుతుంది మరియు దానిలో ఈ క్రింది భాగములు ఉంటాయి:

- **ఆరంభం**
- **సూపర్‌బుక్ సాహసోపేత క్రిస్మస్ చిత్రాన్ని చూపండి.**
- **చర్చ**
- **వ్యక్తిగత సాక్ష్యం**
- **పుస్తకాలు పంచుట & ముగింపు**

బోల్డ్ లో ఉన్న విషయములను పాఠం సమయములో పిల్లలకు బిగ్గరగా చదివి వినిపించాలి.

ఇటాలిక్స్ లో ఉన్న విషయములన్ని అధ్యాపకునికి ఇవ్వబడిన సూచనలు.

ANCHOR
together we can achieve more

**Anchor Network Christmas Kick-Off Event (SUPB-CKE), Telugu**

Copyright © 2019

Superbook content © 2018 The Christian Broadcasting Network, Inc. Superbook® and the Superbook logo are registered trademarks of The Christian Broadcasting Network, Inc. All rights reserved.

Biblical material appearing in the book is used with the prior permisison of the Bible Society of India, the copyrights holders.'' Used by permission. All rights reserved.

# క్రిస్మస్ ఆరంభ వేడుక

**వేడుక యొక్క సారాంశం:**
క్రిస్మస్‌ను జరుపుకొనుట వెనుక ఉన్న నిజమైన కారణమును పంచుకొనుటకు, పిల్లలతో కొనసాగు అనుబంధములను అభివృద్ధి చేసుకొనుటకు, మరియు భవిష్యత్తు సువార్త పరిచర్య అవకాశములను నిర్మించుటకు ఈ వేడుక ఒక మంచి అవకాశము.

**పాఠ్య లక్ష్యములు:**

* అన్నిటి కంటే గొప్ప బహుమానమైన యేసు క్రీస్తు యొక్క జననము క్రిస్మస్ యొక్క నిజమైన అర్థమని పిల్లలు గుర్తించగలుగుతారు.
* మన లోకమునకు రక్షకుడు కావాలని, ఆ ఉద్దేశమును నెరవేర్చుటకు యేసు వచ్చాడని పిల్లలు అర్థం చేసుకుంటారు.
* యేసు అద్వితీయుడైన సత్య దేవుడని పిల్లలు అర్థం చేసుకుంటారు.
* భవిష్యత్తులో జరుగు యాంకర్ నెట్వర్క్ వేడుకలు మరియు సభలలో పాలుపంచుకొనుటకు పిల్లలు ఆహ్వానించబడతారు మరియు ప్రోత్సహించబడతారు.

**అవసరమైన వస్తువులు:**

* సాహసోపేత క్రిస్మస్ సూపర్‌బుక్
* అన్నింటికన్నా గొప్ప బహుమానం *(ప్రతి చిన్నబిడ్డకు ఒక పుస్తకం)*



## ఆరంభం *(5 నిమిషాలు)*

స్వాగతం! ఈ రోజు మిమ్మును ఇక్కడ చూడడం మరియు మీతో ఒక విశేషమైన ఫిలింను పంచుకోవడం చాలా సంతోషకరమైన విషయం. ఇది క్రిస్మస్ మరియు దానిని జరుపుకొనుటకు కారణమును గూర్చినది.

అయితే ముందు, మనలను మనం పరిచయం చేసుకొనుటకు కొంత సమయం తీసుకుందాం. నేను [మీ పేరు చెప్పండి]. ఇప్పుడు, మీ పేర్లు చెప్పండి.

*వారి పేర్లు చెప్పుటకు ప్రతి ఒక్కరికి కొంత సమయం కేటాయించండి.*

మనము ఎవరో, ఇక్కడ ఎందుకు ఉన్నామో అందరికీ తెలుసు కాబట్టి, ఇప్పుడు ఫిలింను చూద్దాము. మీరు ఒక కుర్చీలో హాయిగా కూర్చోండి.

## సాహసోపేత క్రిస్మస్ సూపర్‌బుక్ చూపండి

*(ఫిలిం చూపించుటకు: 56 నిమిషాలు, ఇంకా అవసరమైతే 5 నిమిషాలు విరామం)*

*పిల్లలు విసుగు చెందుచున్నారని మీకు అనిపిస్తే, ఒక చిన్న విరామం ఇవ్వండి. పిల్లలను నిలువబడి అటు ఇటు తిరిగనియ్యండి లేక త్రాగుటకు ఏమైనా ఇవ్వండి. కొంత విరామం తరువాత, గుంపు తిరిగివచ్చినప్పుడు ఫిలింను కొనసాగించండి. పిల్లలు ఫిలిం మీద దృష్టిపెట్టాలని మేము కోరుచున్నాము మరియు ఇది దానిలో సహాయపడుతుంది!*

## చర్చ *(15 నిముషాలు)*

ఫిలింలో, మనము యేసును గూర్చి నేర్చుకున్నాము. మనము క్రిస్మస్ జరుపుకొనుటకు కారణం ఆయనే. ఆయన మనము పొందుకున్న అత్యుత్తమమైన బహుమానం.

ఫిలిం చూడడం ద్వారా మీరు యేసును గూర్చి ఏమి నేర్చుకున్నారు? *(బిగ్గరగా జవాబిచ్చుటకు కొందరు వాలంటీర్లను ముందుకు పిలవండి.)*

చాలా అద్భుతం! పంచుకున్నందుకు ధన్యవాదాలు. ఇప్పుడు, యేసును గూర్చి ఇంకా తెలుసుకోవాలని ఆశపడితే మీ చెయ్యి పైకెత్తండి? *(పిల్లలను చేతులు ఎత్తనియ్యండి, తరువాత వారి స్పందనల కొరకు ధన్యవాదాలు తెలపండి.)*

## వ్యక్తిగత సాక్ష్యం *(5 నిమిషాలు)*

యేసు నాకు మంచి స్నేహితునిగా ఉన్నాడు మరియు ఆయన నా కొరకు ఎంత గొప్ప బహుమానమైయున్నాడో క్రిస్మస్ జ్ఞాపకం చేస్తుంది.

*మీ వ్యక్తిగత సాక్ష్యమును పిల్లలతో క్లుప్తంగా పంచుకోండి.*

## పుస్తకాలు పంచుట & ముగింపు *(సుమారుగా 10 నిమిషాలు)*

ఇప్పుడు, నేను మీకొక బహుమతి ఇవ్వాలనుకొనుచున్నాను! ఇది ఒక ప్రత్యేకమైన పుస్తకము. దీనిని మీ దగ్గర ఉంచుకొని మీ కుటుంబములకు కూడా ఇవ్వండి. మీరు ఫిలింలో నేర్చుకున్నవాటిని గూర్చి ఇది జ్ఞాపకము చేస్తుంది మరియు మీరు ఇంటి దగ్గర పూర్తి చేయవలసిన కొన్ని ఆహ్లాదకరమైన ఆటలు కూడా ఇందులో ఉన్నాయి.

*అన్నింటికన్నా గొప్ప బహుమానం అను పుస్తకమును పిల్లలకు పంచండి.*

మనము యేసును గూర్చి చాలా మాట్లాడాము, ఆయన ఎవరు మరియు ఆయన ఇచ్చు అద్భుతమైన బహుమానమైన క్షమాపణను గూర్చి అనేక విషయాలు నేర్చుకున్నాము.

వచ్చినందుకు, ఫిలిం చూసినందుకు, పాలుపంచుకున్నందుకు ధన్యవాదాలు. ఇంకా ఎన్నో విషయాలు నేర్చుకొనుటకు మన తరువాత కూడికకు కూడా వస్తారని ఆశించుచున్నాను. వాస్తవానికి, నేను తరువాత మీకు చూపించబోవు కార్టూన్ ఎపిసోడ్, ఒక శూరుని జయించుటకు దేవుడు ఒక చిన్న బాలుని ఎలా ఉపయోగించుకున్నాడో తెలియజేస్తుంది.

*పిల్లలను ఇంటికి పంపివేయండి.*

ముగింపు

